


# నవభూమి పాలమూరు

అనుబంధం

20 మార్చి ,2025 మంగళవారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## కొల్లాపూర్ పీజీ సెంటర్‌లో విద్యార్థి

# సంఘాల ఆందోళన



**కొల్లాపూర్, నవభూమి:-**ఓయూలో నిరసనలు, ధర్నాలు చేపట్టొద్దని జారీ చేసిన సర్క్యులర్‌ను ఎత్తివేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఉన్న పీజీ కళాశాలలో బీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి బి.దాస్, బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు శేఖర్ విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. విద్యార్థులతో పెట్టుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయని హెచ్చరించారు. విద్యార్థులు ధర్నాలు రాస్తారోకాలు చేయవద్దని చేసిన సర్క్యులర్ అప్రజాస్వామికమని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించకుండా విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వం విద్యార్థుల గొంతు ఎంత నొక్కితే అంత గట్టిగా గొంతు ఎత్తుతామని అన్నారు. ధర్నాలు, సభలు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని వారు గుర్తు చేశారు.రెగ్యులర్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వలన నెట్, సెట్ క్వాలిఫై అయిన విద్యార్థులు ఎంతోమంది పీహెచ్‌డీ చేయడానికి వీలు లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వం వెంటనే విశ్వవిద్యాలయాల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం బడ్జెట్లో విద్యారంగానికి కావాల్సిన నిధులను కేటాయించకుండా విద్యాలయాలను నిర్వీర్యం చేస్తూ విద్యా పరిరక్షణ కోసం గొంతు ఎత్తే వారిపై కాగితాలతో నిర్బంధిస్తామంటే కుదరదని పేర్కొన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే యూనివర్సిటీలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానంలో సంస్కరణల పేరుతో బడుగు బలహీన వర్గాలకు విద్యను దూరం చేస్తుంటే వ్యతిరేకించవలసిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బిజెపి ప్రభుత్వానికి వంత పాడుతుందని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ పీజీ సెంటర్లలో కూడా విద్యార్థులకు సరైన సౌకర్యాలతో పాటు బోధించేందుకు టీచింగ్ ఫ్యాకల్టీ కూడా లేదన్నారు. దీంతో నాణ్యమైన ఉన్నత విద్య ఎలా వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధి కోసం నూతన ఆవిష్కరణలు జరిగే యూనివర్సిటీల పట్ల నిర్లక్ష్యం రాష్ట్ర అభివృద్ధికి దేశ అభివృద్ధికి మంచిది కాదన్నారు. వెంటనే విద్యా వ్యతిరేక విధానాలను పక్కనపెట్టి విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. విద్యా వ్యతిరేక విధానాలను ఇలాగే అవలంబిస్తే విద్యార్థులు ప్రభుత్వంపై తిరగబడే రోజులు వస్తాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ పీజీ సెంటర్ విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లు చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి

# రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు



## యువతీ,యువకుల కోసమై కల్వకుర్తి పట్టణ కేంద్రంలో

# సుంకిరెడ్డి మెగా జాబ్ మేళా

- పాల్గొన్న ఇచేత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్-సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
- మార్చ్ 25వ తారీకు డీకే ఫంక్షన్ హాల్లో మెగా జాబ్ మేళా
- యువతీ,యువకులతోజాబ్ మేళా అవగాహన సదస్సు




**కల్వకుర్తి,ఆమనగల్,మార్చ్ 18,నవభూమి:-**అమనగల్ పట్టణ కేంద్రంలోనీఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలోఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్ మండల నిరుద్యోగ యువతీ,యువకులతో జాబ్ మేళాకి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ,యువకులను దృష్టిలో ఉంచుకొని మార్చ్ 25 వ తారీఖు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో సికేఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి మెగా జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్క నిరుద్యోగి సద్వినియోగం చేసుకోవాలని,50 కి పైగా కంపెనీలతో ఏర్పాటు చేస్తున్న జాబ్ మేళ ద్వారా 5,000 మందికి పైగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల అందించడమే లక్ష్యంగా జాబ్ మేళ నిర్వహిస్తున్నామని,జాబ్ మేళా యొక్క వివరాలను ప్రతి నిరుద్యోగికి తెలియపరచి,వారిని చైతన్య పరిచి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనీ,ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,ఉద్యోగ అవకాశాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సంధర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,శ్రీనివాస్ రెడ్డి,అభినవ్ రెడ్డి,అండేకర్ రాజశేఖర్,మల్లేష్ నాయక్,దుడ్డు కృష్ణ,శాంతిలాల్ లతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మొగిలి దుర్గాప్రసాద్‌కి ఘనంగా సన్మానం



**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి:**నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ రెండవసారి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నియమించిన సందర్భంగా కల్వకుర్తి బిజెపి కార్యాలయంలో భాజపా నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 35 ఏళ్లగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్నందుకు పార్టీ గుర్తించి రెండవసారి రాష్ట్ర కౌన్సిల్ లాంటి కీలక పదవి కట్టబెట్టిందని పేర్కొన్నారుఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గుర్రాల రాంభూపాల్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు నీరు కంటి రవీందర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్య కృష్ణ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ బృంగి వివేకానంద కల్వకుర్తి మున్సిపాలిటీ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,నాయకులు శేఖర్ రెడ్డి,లక్ష్మీనరసింహ,అరవింద్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి గోడల పై స్వచ్ఛభారత్ పెయింటింగ్




**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి:-** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛ భారత్ లో భాగంగా ప్రతి ఒక్కరు పాటించే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి గోడల పై పెయింటింగ్ వేయించడం జరిగిందని కమిషన్ తెలియజేశారు. అదే విధంగా మిగతా ప్రభుత్వ ఆఫీస్ గోడ మీద పెయింటింగ్ తో సహా వివిధ రకాల కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటున్నట్లుగా కనిపించే విధంగా వేయించడం జరిగింది. మాత శిశు సంక్షేమం ఏ విధంగా ఉండాలి నీటి నిలువ, మొక్కల పెంపకం, పరిశుభ్రత, జంతువుల సంరక్షణ, వంటి చిత్రాలతో ఆకర్షణీయంగా గోడలను తీర్చిదిద్దడం జరిగింది. వీటి ద్వారా ప్రజలలో నూతన ఉత్సాహాన్ని కలిగించే విధంగా ఉందని పుర కమిషనర్ తెలియజేశారు.

## భగత్ సింగ్ కాలనీ కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య



**కల్వకుర్తి,మార్చ్ 18,(నవభూమి:-**కల్వకుర్తి పట్టణంలోని విద్యానగర్ భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నూతన కమిటీ అధ్యక్షులు ఎముక జంగయ్య అన్నారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కాలనీవాసులు అందరు కలిసి సమావేశం నిర్వహించి,నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ అధ్యక్షుడు ఎముక జంగయ్య మాట్లాడుతూ,కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు, మిషన్ భగీరథ వాటర్,అండర్ డ్రైనేజ్,రోడ్లు,పార్కుల సుందరీకరణ తదితర సమస్యలు ఉన్నాయని తెలిపారు.ఐక్యమత్యం,అందరి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధుల సహకారంతో ముందుకు సాగడంతో పాటు కాలనీ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామని ఆయన తెలిపారు.ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ,సమస్యల పరిష్కారానికి సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తే అభివృద్ధి పథంలో ముందంజలో ఉండవచ్చని,కల్వకుర్తి పట్టణానికి భగత్ సింగ్ కాలనీ నీ ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.కమిటీ ఎన్నిక అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గ సభ్యులను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి :-** కల్వకుర్తి ఆర్టీసీ డిపోకు 16 కొత్త బస్సులు మంజూరు చేస్తూ రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్రంలో 1000 బస్సులు మంజూరు చేయగా,అందులో కల్వకుర్తి డిపోకు ఈ నెలలో 14,మే,జూన్ నెలలో మరో రెండు బస్సులు,మొత్తం 16 బస్సులు మంజూరు చేస్తున్నట్లు రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉత్తర్వులు జారీ చేశారు.కల్వకుర్తి డిపోకు నూతనంగా బస్సులు మంజూరు చేయడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

రాజీవ్ యువ వికాసం

## ప్రతి ఒక్క నిరుద్యోగి అప్లై చేసుకోవాలి

### యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు

### బీస బాల్ రాజు



**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి:-**రాజీవ్ యువ వికాసం పేరుతో 6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి కల్వకుర్తి మండల్ యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు.గత పది సంవత్సరాలుగా తీవ్ర అన్యాయానికి గురి అయిన నిరుద్యోగులకు కాంగ్రెస్ ఈ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరొకవైపు ఉపాధి అవకాశాల్ని పెంపొందించడం కోసం సబ్సిడీతో లోన్ అందించడం హర్షించదగ్గ విషయమని బీస బాల్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సహకరించిన క్యాబినెట్ మంత్రులకు ఎమ్మెల్యేలకు ఇన్చార్జిలకు బీసీ కమిషన్ చైర్మన్ మరియు ఎస్సీ కమిషన్ చైర్మన్ లకు యువజన కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదే విధంగా కల్వకుర్తి మండల్ - టౌన్ పరిధిలో ఉన్న యువత ప్రతి ఒక్కరూ అప్లై చేసుకోవాలని ఈ రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగులకు ఒక గొప్ప వరం అని బీస బాల్ రాజు అన్నారు.

## కల్వకుర్తి బిఆర్ఎస్వి నాయకులు ముందస్తు అరెస్టు

**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి:-** ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఇకనుండి ఎలాంటి సభలకు, ధర్నాలకు, సమావేశాలను నిర్వహించవద్దంటూ సోమవారం రోజు సర్కులర్ జారీ చేయడానికి వ్యతిరేకిస్తూ విశ్వవిద్యాలయంలో ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజు అసెంబ్లీ ముట్టడికి బిఆర్ఎస్వి పిలుపునివ్వడం జరిగింది,ఈ సందర్భంగా బిఆర్ఎస్వి నాయకులను కల్వకుర్తి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది అని బిఆర్ఎస్వి నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కిషోర్ ,రామకృష్ణ ,నాగరాజు లను కల్వకుర్తి పోలీసులు బైండ్ ఓవర్ చేయడం జరిగింది.




## బీసీ బిల్లు చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

### బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ,కల్వకుర్తి



**కల్వకుర్తి,మార్చ్ 18,నవభూమి:-**కల్వకుర్తి పట్టణంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగాలపరంగా అవకాశాలు కోల్పోతున్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాలలో కల్పించడానికి రూపొందించిన బిల్లును తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టడం ఆ బిల్లుకు భారతీయ రాష్ట్ర సమితి భారతీయ జనతా పార్టీ సిపిఐ ఎంఐఎం పార్టీలు సంపూర్ణంగా మద్దతు తెలపడం జరిగింది.ఈ బిల్లును స్వాగతిస్తూ చొరవ తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. అదేవిధంగా కేవలం బిల్లు తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ఆర్డినెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది.ఇంతకుముందుకు తమిళనాడు రాష్ట్రంలో ఏ విధంగా అయితే 50% నుంచి రిజర్వేషన్లు ఇస్తున్నారు.దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తో కలిపి 60 శాతం ఉన్నది కాబట్టి ఇప్పుడు బీసీ బిల్లుకు ఎలాంటి అడ్డంకులు ఉండవని స్పష్టంగా తెలుస్తుంది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం కూడా 70 ఏళ్ల చరిత్రలో బీసీలను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటు తనం తెలంగాణలో కనబడుతుంది కాబట్టి తమిళనాడులో మాదిరిగా బీసీ బిల్లును షెడ్యూల్ 9 లో చేర్చాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా బీసీ బిల్లు పెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదం పొందేలా చేసిన బిఆర్ఎస్ బిజెపి సిపిఐ ఎంఐఎం పార్టీలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి గోపాల్ ముఖ్య సలహాదారులు సదానందం గౌడ్ కానుగుల జంగయ్య, రమేష్ బాబు, భాను చందర్, భాస్కర్ పాల్గొన్నారు.

## రామాపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**వడ్డేపల్లి నవభూమి:-** రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు స్కూల్ టీచర్లు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరసింహ మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి కేవలం ఎంపీసీ, బైపిసి గ్రూపులే కాకుండా వృత్తి విద్యా నైపుణ్య కోర్సులు కూడా చదువుకుంటే భవిష్యత్తులో రాణించే అవకాశం ఉంటుందని సూచించారు. రాబోయే కాలంలో ఏఐ టెక్నాలజీతో విద్యార్థులకు బోధించడం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండాలని, పదవ తరగతి ఫలితాల్లో మంచి జీపీఏ సాధించాలని గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. బోధిని కళాశాల యాజమాన్యం వారు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో వివిధ తరగతుల వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు పాల్గొన్నారు.

